# పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



**వేములపల్లి అక్టోబర్ 31(ఫోకస్ న్యూస్)**

మండల వ్యాప్తంగ మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్బంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగ మండల వ్యాప్తంగ దాదాపు 70%పైగా వరి పొలాలు అడ్డం పడి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్ట పోయిన ప్రతి రైతుకు ఎకరానికి 25వేయిల రూపాయలు నష్ట పరిహారం అందించాలని అన్నారు.సొంత పోలాలు ఉన్నవారే కాకుండా కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసిన వారి పంట కూడా చేతికి వచ్చే క్రమంలో తుఫాన్ దాటికి అంత అడ్డం పడి పంట మొత్తం ఆగం అవ్వడంతో దుఃఖం లో మునిగి పోయారని అలాంటి వారిని కూడా ప్రభుత్వం ఆదుకోవాలని అలా చేయకుంటే వారు ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.మరో 48గంటల్లో ప్రభుత్వం స్పందించి తుఫాన్ దాటికి నష్ట పోయిన పంటను గుర్తుంచి పరిహారం అందేలా చూడాలని అలా కాకుంటే పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు మాజీ అధ్యక్షుడు చిర్రా మల్లయ్య యాదవ్,జిల్లా నాయకుడు కట్ట మల్లేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి,మజ్జిగపు సుధాకర్ రెడ్డి,కృపాకర్ రావు,గోపాల్ రావు, పుట్టల సందీప్, ఇశ్రాయేలు, పౌలు, నాగరాజు, బంటు రాము, వీరస్వామి,సందీప్ తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు పదవులు ఇవ్వర

### బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు

### జాజుల లింగంగౌడ్

**నల్గొండ(మిర్యాలగూడ)అక్టోబర్ 31(ఫోకస్ న్యూస్)**

రాష్టంలో 60శాతం ఉన్న బీసీలకు పదవులు ఇవ్వకుండ అన్యాయం చేస్తున్నారని బీసీ సంఘం నేత జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం అగ్రవర్ణాలకే పదవులుకట్టబేడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర సలహాదారులుగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని అదేవిధంగా సివిల్ సప్లై చైర్మన్ గా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుని ఏవిధంగ నియమిస్తారని అన్నారు. పదవులు అనుభవిస్తున్న వారికే మళ్ళీ పదవులు కట్టబెట్టడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు.ఆర్టిఐ కమిషనర్లలో ఒక్క బీసీని కూడా నియమించకుండా బీసీలను అవమానించిన ప్రభుత్వం ఈరోజు అగ్రకులాలకు వచ్చేసరికి వారికి పదవులను ఇష్టారాజ్యంగా ఇస్తుందన్నారు.

# ఘనంగా ఐక్యత దినోత్సవం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ అక్టోబర్. :31**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండలంలోని ముత్తంగి జ్యోతిబా గురుకులం బాలికల పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ దినోత్సవాన్ని ఐక్యత దినోత్సవం గా ఘనంగా జరుపుకున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడటానికి అప్పటి హైదరాబాద్ నిజాం కు వ్యతిరేకంగా ఆపరేషన్ పోలో నిర్వహించి భారత దేశంలో విలీనం చేశారని ఆయన ఎంతో చాకచక్యంగా భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విలీనం చేశారని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు రోటరీ క్లబ్ సభ్యులు మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సంగారెడ్డి జిల్లా కన్వీనర్ డాక్టర్ రాజు గౌడ్ తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో రోటిరి క్లబ్



నిర్వహిస్తున్న కార్యక్రమాలను రోటరీ క్లబ్ అధ్యక్షులు కిషన్ వివరించారు. బాలికలు బాగా చదివి ఉన్నత స్థానంలోకి వచ్చి దేశానికి మరియు సమాజానికి రాష్ట్రానికి సేవలు అందించాలని సంగారెడ్డి జిల్లా రోటరీ క్లబ్ సభ్యులు లింగ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతిబా పూలే బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ హారిత, డాక్టర్ రాజు గౌడ్, కిషన్, లింగ గౌడ్, దినేష్, విశ్రాంత మండల విద్యాధికారి మరియు అడ్వకేట్ రోటరీ క్లబ్ సభ్యులు డి అంజయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో పాల్గొన్న బాలికలకు బహుమతులు అందజేశారు.




## పటేల్ స్ఫూర్తితో శాంతి భద్రతల పరిరక్షణ : డిఎస్పి కృష్ణ కిషోర్

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 31**

దేశ సమగ్రతకు పాటుపడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్ స్పష్టం చేశారు.

దేశ ప్రథమ హెూం మంత్రి, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఏక్తా దివస్ లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2 కే రన్ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రధాన రహదారి గుండా ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు పరుగు కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని డిఎస్పి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆధునిక భారతదేశాన్ని నిర్మించిన మహానాయకులలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఒకరన్నారు. దేశ చరిత్రలోనే అత్యంత సంక్లిష్ట సమయంలో, విభజన పరిస్థితుల్లో ఆయన కృషి మ- రవలేనిదని , దేశ సమైక్యత కోసం దృఢంగా నిలబడిన తీరు సాటిలేనిదని కొనియాడారు. బ్రిటిష్ పాలకుల కుయుక్తులతో ముక్కలు కాకుండా ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకం చేశారన్నారు. సమైక్య భారత నిర్మాతగా, ప్రధాన శిల్పిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. డివిజన్ లో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ అంకితభావంతో పనిచేస్తుందన్నారు. శాంతి భద్రతలకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు గణేష్, రాజ్ కుమార్, ఎస్సైలు ఉపేందర్, పిల్లల రాజు, ప్రమోద్, రమేష్, అంజమ్మ, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, పోలీసు సిబ్బంది , స్థానికులు పాల్గొన్నారు.

# దేశం కోసం ఆమె త్యాగం చిరస్మరణీయం

### ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నాయకుల స్మరణ

### గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి :మచ్చ శ్రావణ్**

**రాయపర్తి అక్టోబర్ 31**

భారతదేశపు తొలి మహిళా ప్రధాని, 'ఉక్కు మహిళ'గా ప్రఖ్యాతి గాంచిన దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

రాయపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలోని ఇందిరా



గాంధీ గారి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

గ్రామ అధ్యక్షుడు మచ్చ రమేష్ మాట్లాడుతూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం ఇందిరా గాంధీ చేసిన కృషిని కొనియాడారు. దేశాభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ఆమె తీసుకున్న చారిత్రక నిర్ణయాలను గుర్తు చేశారు."పేదలకు అండగా నిలబడి, బ్యాంకుల జాతీయీకరణ, భూసంస్కరణల వంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న ఘనత ఇందిరమ్మకే దక్కుతుందని" ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొని ఇందిరా గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ప్రధాని పట్ల తమ గౌరవాన్ని, నిబద్ధతను చాటుకున్నారు

## నవంబర్ 1న చలో హైదరాబాద్

**నాచారం అక్టోబర్ 31(నేటి ఫోకస్ న్యూస్):**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై దాడిని మాదిగ సమాజం తీవ్రంగా ఖండించింది. "దళితుడైన న్యాయమూర్తిపై దాడి అంటే ఆత్మగౌరవంపై దాడే. దాడి చేసిన వారికి కఠిన శిక్ష విధించాలి" అని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.నవంబర్ 1న 'చలో హైదరాబాద్' నిరసన ర్యాలీకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, కేశపాక రామ్‌చందర్ మాదిగ, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ కొరపాక అంజి మాదిగ, నాచారం నాయకులు ఏర్పుల నర్సింగరావు, పొన్నాల మహేందర్, ఇళ్ల సంతోష్, కొరపాక యోగేష్ కుమార్, చింత మధు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు పౌష్టికాహారం తప్పనిసరి -ఏ సీడీపీఓ విజయలక్ష్మి

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 31

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం దృష్ట్యా సరైన పౌష్టికాహారం అందించాల్సిందిగా ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మి సూచించారు. శుక్రవారం ఆమె మండలంలోని శంకర్ తండా, బంగారు చెలిమి తండా, రామచంద్రు తండా అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పలు రికార్డులను, పిల్లల హాజరు వివరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన విజయలక్ష్మి, చిన్నారుల ఎదుగుదలలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి, సమయానికి పరిశుభ్రంగా వండిన ఆహారం అందించాలని సూచించారు. అలాగే కేంద్రాలను శు భ్రంగా ఉంచి, క్రమం తప్పకుండా హాజరు పత్రాలు, రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మమత, మంగమ్మ, స్వరూప రాణి, ఆయాలు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నేలకూలిన ఇల్లు నిరాశ్రయులైన పేద కుటుంబం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 31



మొంథా తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు పేద కుటుంబాల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన చింతల సైదమ్మ%–%ఎల్లయ్య దంపతుల పూరిగుడిసె వర్షాల బారిన పడి కూలిపోయింది.

బాధితుల సమాచారం ప్రకారం, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇంట్లోకి నీరు చేరి గోడలు బలహీనమయ్యాయి. గురువారం మధ్యాహ్నం ఇంటిముందు ఉన్న సమయంలో ఒక్కసారిగా గోడ కూలిపడింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.

ఇంటి గోడ కూలిపోవడంతో ఆ పేద కుటుంబం నిరాశ్రయులుగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. అధికారులు స్పందించి తక్షణ సాయం అందించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధితులు వేడుకుంటున్నారు. స్థానికులు కూడా ఈ కుటుంబానికి సహాయం చేయాలని కోరుతున్నారు.

# వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకోవాలి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 31

బ్రిటిష్ చెర నుండి దేశం విముక్తి చేసిన అనంతరం పలు సంస్థానాలను భారత్ లో భాగం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని మేరా భారత్ జిల్లా యూత్ కోఆర్డినేటర్ బానోతు వీరన్న నాయక్ తెలిపారు.

దేశ తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే సమగ్రత ర్యాలీ నిర్వహించారు.




ఈ సందర్భంగా వీరన్న నాయక్ మాట్లాడుతూ.... దేశ సమైక్యత, సమగ్రత పట్ల ఆయన దూరదృష్టి, సాహసం, స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో పలు విపత్కర సమస్యలను ఎదుర్కొని దేశాన్ని ముందుకు నడిపించిన విధానాన్ని ప్రజలందరూ ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారన్నారు.

సర్దార్ వల్లభాయి పటేల్ ఆదర్శాల సాధనకు జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాల్లో యువత ముందు వరుసలో నిలవాలని విజ్ఞప్తి చేశారు. సర్దార్ వల్లభాయి పటేల్ దృఢ సంకల్పంతోనే భారత్‌లో హైదరాబాద్ విలీనమైందన్నారు. సర్దార్ వల్లభాయి పటేల్ అందించిన స్ఫూర్తితో జాతీయ సమగ్రత, ఏకత, యువజన భాగస్వామ్యం వంటి ఆదర్శభావనలను ఒక ఉత్సవంగాజరుపుకునేందుకు మేరా యువభారత్ కృషి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ఎస్సై చొరవ



ప్రధాన రహదారిపై రోడ్డు మరమ్మతులు ఎస్సై ప్రమోద్ కుమార్

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 31

తొర్రూరు%–%వలిగొండ ప్రధాన రహదారిలోని లొట్లబండ తండ ప్రాంతంలో దెబ్బతిన్న రహదారి కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన పెద్దవంగర పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు.

తీవ్ర వర్షాల కారణంగా రోడ్డు అంతా గుంతలతో నిండిపోయి, భారీ వాహనాల %జూ%రాకపోకలకు ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో ఎప్పుడైనా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండటాన్ని గుర్తించి, ఎస్సై వెంటనే చర్యలు చేపట్టారు.

తన సిబ్బందితో కలిసి శుక్రవారం రోడ్డుపై ఉన్న గుంతలను డాంబర్‌తో పూడ్చి, ప్రయాణికుల భద్రతకు మార్గం సుగమం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసు అధికారిగా చూపిన ఈ చొరవ స్థానిక ప్రజల్లో ప్రశంసలు పొందింది.

# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 31

మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య లు అన్నారు.శుక్రవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని,భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి, భారత ఏకీకరణ శిల్పి ఇనుప మనిషిగా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా దేశంలో గరీబీ హటావో అనే నినాదంతో దేశంలో ఉన్న ఇల్లు లేని పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చిన ఐరన్ లేడీ ఇందిరా గాంధీ అని కొనియాడారు. భారత ఏకీకరణ శిల్పి ఇనుప మనిషిగా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి,



నాయకులు భూసాని రాము,బి.వెంకన్న యాదవ్, గూడెల్లి రామచంద్రయ్య,చిదిరాల రవి, నడిగడ్డ మధు,జాటోతు రమేష్ నాయక్, బీకు నాయక్,నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 31

మండల కేంద్రంలో గురువారం సాయంత్రం జరిగిన బైక్%–%ట్రాక్టర్ ప్రమాద ఘటనలో పారిపోయిన ట్రాక్టర్ డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు మండలం గుడిబండ తండాకు చెందిన బానోతు యాకయ్య, తన పెదనాన్న టీక్యాతో కలిసి సూర్యాపేట జిల్లా బందరామారం శివారులోని



మంద తండాకు జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో వీరు తొర్రూరు%–%వలిగొండ ప్రధాన రహదారిలోని పెద్దవంగర పరిధిలో గంటకుంట ఎక్స్‌రోడ్డు వద్దకు చేరుకోగానే, ఎదురుగా వస్తున్న మొక్కజొన్న లోడుతో ఉన్న ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో యాకయ్య, టీక్యా ఇద్దరూ తీవ్ర గాయాలపాలై సమీప ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం అనంతరం ట్రాక్టర్ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై యాకయ్య తండ్రి నిమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, గుర్తు తెలియని ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ వెల్లడించారు.